A

**అడల్ట్స్ ఓన్లీ కథ!**

# అర్పణ

**మోహన్‌రెడ్డి**



''నాకు భయంగా ఉంది'' అతను చేయి వేయబోతుంటే దూరంగా జరిగింది గౌరి.

నవ్వాడు శివరామ్ ''నాకు కూడా టెన్షన్‌గానే ఉంది'' ఆమెకు దగ్గరగా జరిగి భుజం మీద చేయి వేశాడు.

మంచం మీద నుండి గభాల్న లేచి నిలబడింది.

''నిలబడ్డావెందుకు? కూర్చో'' ఆమె భుజాలమీద చేతులు వేసి కూర్చోబెట్టాడు.

ఆమె శరీరంలోని వణుకు అతనికి స్పష్టంగా తెలుస్తోంది.

ఎందుకలా భయపడుతోంది? మనసులో అనుకున్నాడతను.

''మంచినీళ్ళు త్రాగుతావా?''

''ఊహు వద్దు''

18 యేళ్ళ ముగ్ధ ఆమె. 23 ఏళ్ళ నవమన్మథుడతను. నిన్న తెల్లవారు ఝామున వారి పెళ్ళి జరిగింది. ఈరోజు తొలిరేయి.

22 యేళ్ళ వయసుకే ఒక మల్టీ నేషనల్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా క్యాంపస్ సెలక్షన్స్‌లో ఎంపిక చేయబడ్డాడతను.

వృత్తిపట్ల శివరామ్‌కు గల అంకితభావాన్ని, అపారమైన సామర్థ్యాన్ని గ్రహించిన యాజమాన్యం అతన్ని ఒక ప్రత్యేకమైన పనిమీద అమెరికా పంపింది. అనుకున్న వ్యవధిలో విజయవంతంగా అక్కడ ప్రాజెక్ట్‌వర్క్ పూర్తి చేసి బెంగుళూరు వచ్చాడు. మంచి ఉద్యోగంలో స్థిరపడ్డాడు కదా అనుకుని పెళ్ళి చేయాలని ముచ్చటపడ్డారు తల్లిదండ్రులు.

''నాకు ఇపుడే పెళ్లి చేసుకునే ఉద్దేశ్యం లేదు. మరో నాలుగేళ్ళు ఇలా హేపీగా ఉండనివ్వండి'' అని చెప్పినా వినకుండా బ్రతిమిలాడి పెళ్ళిచూపులకు తీసుకువెళ్ళారు అమ్మానాన్న.

అయిష్టంగా వెళ్ళినా పెళ్ళిచూపుల్లో పట్టుపరికిణీ, ఓణీలో సహజమైన అందంతో కనిపించిన గౌరిని చూసి ముగ్ధుడయ్యాడు. డిగ్రీ ఫస్టియర్ చదువుతోందామె.

గౌరిని చూడగానే అతని ముఖంలో తళుక్కుమన్న మెరుపును గ్రహించిన తల్లిదండ్రులు వెంటనే కొడుకు చేత ఊ అనిపించి 15 రోజులు తిరగకుండా పెళ్ళి చేశారు.

ఇపుడు గదిలో అతను ఒక విధమైన టెన్షన్‌తో ఉంటే ఆమె మరో విధమైన భయంతో ఉంది.

''పాలు తాగుతావా?'' పాలగ్లాసు ఆమెనోటి దగ్గర పెట్టాడు.

అతని చేతిలో నుండి గ్లాసు తీసుకుని టీపాయ్ మీద ఉంచి మూతపెట్టింది.

''భయంగా ఉందా?''

అవునన్నట్టు తలూపింది

''ఎందుకు?''

జవాబు చెప్పలేదామె.

''దీన్ని భయం అనరు. సిగ్గు అంటారు'' ఆమెకు దగ్గరగా జరిగాడు శివరామ్.

తలెత్తి అతని వైపు చూసింది. ఆమె కళ్ళలో నీటిని చూసి చలించిపోయాడు.

ఎంతోసేపు బ్రతిమిలాడాక నోరు విప్పింది గౌరి.

''నొప్పిగా అసహ్యంగా ఉంటుందని మా ఫ్రెండ్ చెప్పింది''

భార్య మాటలకు ఆశ్చర్యపోయాడు. ఏమనాలో తోచలేదు. కొద్దిసేపయ్యాక అడిగాడు ''ఎవరామె?''

''మా ఫ్రెండ్ లత. తనకు నెల రోజుల క్రితమే పెళ్ళయింది. ఇందాక చెప్పింది. తనను వాళ్ళాయన బాగా హింసిస్తాడట! రాత్రి పూట అతని చేష్టల వల్ల తనకు చాలా బాధగా ఉంటుందట! ఆమె మీద పడి..'' ఇక చెప్పలేక ఆగిపోయింది.

భార్య భయానికి కారణం అతనికి అర్థమైంది.

''నీ ఫ్రెండ్ భర్త మొరటుగా ప్రవర్తించడం వల్ల ఆమెకు బాధ, అసహ్యం అనిపించవచ్చు. నేను నిన్ను అలా బాధపెట్టను'' ఆమె జడలోని మల్లెల వాసన ఆఘ్రాణించాడు. నెమ్మదిగా భార్య మీద చేయి వేశాడు.

''ఊహూ! వద్దు. నాకు ఇష్టం లేదు. తలుచుకుంటేనే అసహ్యంగా అనిపిస్తోంది'' మంచం మీద నుండి మళ్ళీ లేచి నిలబడింది.

''సరే వద్దులే కూర్చో. ఏమైనా కబుర్లు చెప్పు'' ఇవాళ్టికి లాభం లేదనుకుని మంచం మీద వెనక్కు జరిగి దిండుకు ఆనుకుని బుద్ధిగా కూర్చున్నాడు.

మౌనంగా కూర్చున్నారు ఇద్దరూ చాలా సేపు. హఠాత్తుగా అడిగింది. ''మీరు ఆఫీస్ పని మీద అమెరికా వెళ్ళి ఆరు నెలలు ఉండి వచ్చారు కదూ!''


''అవును''

''మీకు ఇక్కడకానీ, అమెరికాలోకానీ ఆడపిల్లల ఫ్రెండ్స్ ఎవ్వరూ లేరా?''

''ఎవ్వరూ లేరు. నాకున్న ఒకే ఒక్క గర్ల్‌ఫ్రెండ్‌వి నువ్వే'' అల్లరిగా నవ్వాడు.

ఆమె కూడా నవ్వింది భయాన్ని మరిచి.

''పెళ్ళిచూపులకు వచ్చినప్పుడు పట్టుపరికిణీ, ఓణీలో నువ్వు చాలా బావున్నావు. ఇపుడే పెళ్ళి చేసుకోవాలన్న ఉద్దేశ్యం లేకపోయినా నిన్ను చూడగానే నువ్వే కావాలనిపించింది'' నిజం చెప్పాడతను.



ఆమె కళ్ళు మెరిశాయి.

''నాకు పట్టు పరికిణీలంటే చాలా ఇష్టం. రోజూ అదే కట్టుకుంటాను. డిగ్రీలో జాయినయ్యాక ఇంకా కొన్ని కుట్టించుకున్నాను. కానీ ఇంత త్వరగా పెళ్ళవుతుందనుకోలేదు. పెళ్ళయ్యాక అవి కట్టుకుంటే బాగుండదు కదా!'' నిరాశ ధ్వనించిందామె కంఠంలో.

''పెళ్ళయితే మాత్రం పట్టు పరికిణీలు ఎందుకు కట్టుకోకూడదు? నీ వయసు 18 సంవత్సరాలే కాబట్టి అవే బావుంటాయి. బెంగుళూరు వెళ్ళాక ఇంటి దగ్గర అవే వేసుకో. కానీ రెండేళ్ళ తర్వాత మాత్రం రోజూ చీరలు కట్టుకోవాలి సుమా!''

సంతోషంగా చూసింది గౌరి. అర్ధరాత్రి ఒంటిగంట అయింది. మాట్లాడుతూనే మంచం మీద పడుకుని నిద్రపోయిందామె.

భార్యను బెంగుళూరు తీసుకు వెళ్ళాడు. అతని తల్లిదండ్రులు వచ్చి ఇంటికి కావలసిన వస్తువులు అమర్చి రెండు రోజులుండి తిరిగి వెళ్ళారు.

శ్రద్ధగా చదువుకుని పరీక్షలకు ఒక రోజు ముందు అనంతపురం వెళ్ళింది గౌరి. పరీక్షలైన మర్నాడు తండ్రి ఆమెను తీసుకువచ్చాడు.

వేళకు రుచిగా వంట చేసి పెడుతుందామె. ఇంటిని పొందికగా సర్దుకుని అన్నీ అమర్చి పెడుతుంది. కానీ తన మీద చేయి వేయడానికి అతను ప్రయత్నించినప్పుడల్లా ఫ్రెండ్ లత గుర్తు వస్తుందామెకు. భర్త చేతుల్లో లత ఎలాంటి బాధలకు గురవుతుందో తలచుకుంటే ఒళ్ళు జలదరిస్తుంది. రాత్రిపూట ఆమెను భర్త ఎలాంటి చిత్రహింసలకు గురిచేస్తాడో ఊహించుకుంటే జుగుప్సగా అనిపిస్తుంది గౌరికి.

భార్య మనసులో దృఢంగా వేళ్ళూనుకున్న అర్థంలేని భయాన్ని, అసహ్యాన్ని ఎలా తొలగించాలో శివరామ్‌కు అర్థం కావడం లేదు.

రెండు, మూడుసార్లు ఆమెను కన్విన్స్ చేయడానికి ప్రయత్నించాడు. అతను ఆ విషయం గురించి ప్రస్తావించినపుడు-గౌరి కళ్ళలో స్పష్టంగా కనిపించే ఏహ్యభావాన్ని చూసి అతను వెనకడుగు వేసేవాడు.

బయటికి ఎక్కడికైనా అతను తీసుకు వెళ్ళినప్పుడు ఆ కొత్త ప్రదేశాలను మైమరచి చూసేదామె. బైక్‌మీద అతనికి టచ్ అవకుండా జాగ్రత్తగా కూర్చునేది. ఇంట్లో కూడా అతనికి ఎప్పుడూ కొద్దిదూరంలో ఉండేటట్లు జాగ్రత్తపడేది.

స్వతహాగా పిరికితనం ఉండడం వల్ల వేరే గదిలో పడుకోకుండా డబుల్‌కాట్ మీద అతనికి దూరంగా పడుకునేది.

భార్యాభర్తల మధ్య ఉండే సున్నితమైన అనుబంధం గురించి ఆమెలో ఏర్పడిన ఏహ్యతను ఎలా పోగొట్టాలో అతనికి బోధపడలేదు.

మర్నాడు సాయంత్రం లేడీ డాక్టర్‌ను కలిశాడతను. ముందు కొంచెం సిగ్గుపడినా మొహమాటాన్ని విడనాడి డాక్టర్‌తో అసలు విషయం చెప్పాడు.

భార్య మనసులో నాటుకుని ఉన్న భయాన్ని గురించి అతను చెబుతుంటే డాక్టర్ విస్మయంగా చూసింది.

ఒక డాక్టర్‌గా ఎందరో స్త్రీల గాథలు వ్యథలు విన్నది, చూసిందామె. ఈ రోజుల్లో కూడా ఇలాంటి భార్యాభర్తలు ఉన్నారా అని ఆశ్చర్యపోయింది. పెళ్ళికాకముందే తప్పటడుగు వేసి పక్కదారిలో శారీరక సుఖాలు తీర్చుకునే మగవాళ్ళు ఉన్నారు. భార్య పుట్టింటికి వెళితే పిచ్చివేషాలు వేసే మగవాళ్ళు ఉన్నారు. భార్య పక్కన ఉండి ఇతర స్త్రీల పొందుకోసం తహతహలాడే పురుష పుంగవులు ఉన్నారు. కానీ పెళ్ళయి భార్య తన చెంత ఉన్నా కూడా ఆమె మనసులో ఉన్న భయాన్ని, ఏహ్యభావాన్ని గ్రహించి ఇంతకాలం ఆమెను నొప్పించకుండా ప్రవర్తించిన అతన్ని చూసి ఆశ్చర్యపోయిందామె.

శివరామ్ అన్నాడు ''ఆమె నా భార్య, నా సొంతం అనే ఫీలింగ్ ఉండడంతో ఏ క్షణంలోనైనా నిగ్రహం కోల్పోయి ఆమెకున్న అయిష్టాన్ని లెక్క చేయకుండా నా కోరిక తీర్చుకుంటానేమో అని

## ఆదిలోనే...

బాలీవుడ్‌లోకి ఇప్పుడిప్పుడే వస్తున్న అందాల భామ క్లియో ఇసాక్‌కి ఆదిలోనే హంసపాదన్నట్టు- ఆమె నటిస్తున్న సినిమా గొడవల్లోపడి నానా రభసా అవుతోంది. క్లియో నటిస్తున్న 'మిషన్' షూటింగ్‌ని బల్గేరియాలో పెట్టుకున్న నిర్మాతలు ఆ షూటింగ్‌కి క్లియో టైమ్‌కి రాలేదని ఆమెని వీధినపెడితే- రెండు వారాలు గడిచినా అక్కడ షూటింగ్ ఏర్పాట్లు లేనప్పుడు మేమెందుకు అక్కడ వుండడమని ఇండియాకి వచ్చేశాను- అంటోంది క్లియో. తమ షూటింగ్‌కి ఇబ్బంది కలిగినందుకుగాను ఆ నిర్మాతలు క్లియోకి పాతిక లక్షల నష్టపరిహారం చెల్లించాలంటూ నోటీసు పంపారట. ప్చ్ క్లియో! ఏం జరుగుతుందో!

భయంగా ఉంది. అదే కనుక జరిగితే తనలోని జుగుప్స మరింతగా బలపడుతుంది కానీ అసహ్యం తొలగిపోదు. రేపు నా భార్యను మీ దగ్గరకు తీసుకు వస్తాను. తనకు అర్థమయ్యే విధంగా చెప్పి ఆమె మనసులోని వ్యతిరేక భావాలను మీరు పోగొట్టగ లరా?'' అభ్యర్థనగా అడిగాడు.

''అలాగే'' అందామె చిరునవ్వుతో.

మర్నాడు సాయంత్రం ''బయటికి వెళ్ళొద్దాం'' అన్నాడతను. ఎక్కడికైనా వెళ్ళికొద్దిసేపు గడిపి, అక్కడి నుంచి ఏదో ఒక మిషతో గౌరిని డ్యాక్టర్ దగ్గ రకు తీసుకు వెళ్ళాలన్న ఆలోచనతో ఉన్నాడతను.

డోర్‌లాక్ చేయబోతుండగా ఇంటిముందు ఆటో ఆగింది. ఆటోలో నుండి దిగిన తల్లిదం డ్రులను చూసి గౌరి సంబరపడింది. నాలుగు రోజు లున్నారు ఆమె తల్లిదండ్రులు. వాళ్ళు ఉండగా డ్యాక్టర్ దగ్గరకు ఆమెను తీసుకువెళ్ళడానికి అతని మనసు అంగీకరించలేదు.

అత్తమామలను అనంతపురం బస్ ఎక్కించి ఇంటికి వచ్చాక గౌరితో అన్నాడు. ''రేపటి నుండి మూడు రోజులు సెలవులు వచ్చాయి. ఊటీ వెళ దామా?''

''ఊటీ వద్దు. ధర్మస్థలి చూడాలని ఉంది. తీసుకు వెళ్తారా?!'' పెళ్ళయ్యాక ఆమె అడిగిన మొదటి కోరిక అది.

కాదనలేకపోయాడు శివరామ్.

ధర్మస్థలిలో పట్టుచీర కట్టుకుని దైవదర్శనానికి బయల్దేరిన భార్యను ముగ్ధుడై చూశాడతను.

రాత్రిపూట సంప్రదాయ పద్ధతిలో వెలిగించిన దీపాల వెలుగులో స్వామిని, అమ్మవారిని దర్శించి అలౌకికమైన ఆనందంతో పరవశించారు.

మర్నాడు మధ్యాహ్నం భోజనం చేసి చెట్ల నీడలో నెమ్మదిగా నడుస్తున్నారు. తాను చదువు కుంటున్నప్పుడు కాలేజీలో జరిగిన ఒక సంఘటన గురించి చెబుతున్నాడతను. గౌరి చిరునవ్వుతో ఆలకిస్తోంది. ఆమె పక్కగా రెండడుగుల దూరంలో పాము జరజరా పాకుతూ వెళ్ళింది.

కెవ్వుమని అరిచి భర్తను అల్లుకుపో యింది.

''ఏమైంది?'' అడుగుతూ అటు వైపు చూశాడు. పాము కనిపించింది.

ఆమెలోని భయం గమనించి వీపు మీద చేయి వేసి సన్నిహితంగా లాక్కు న్నాడు.

అలాగే నిలుచుండిపోయారు కొద్దిసేపు. గౌరి తలను మృదువుగా ఇటువైపు తిప్పాడు.

కళ్ళు గట్టిగా మూసుకుని ఉంది.

''పాము వెళ్ళిపోయి చాలా సేప యింది. మనం కూడా వెళదామా?'' నవ్వుతూ అడిగాడు.

కదలకుండా అతని భుజానికి తల ఆన్చి ఉందామె. అపురూపంగా పొదివి పట్టుకుని నెమ్మ దిగా నడిపించుకుంటూ రూమ్‌కు తీసుకువె ళ్ళాడు. రూమ్‌కు చేరాక భార్యను నెమ్మదిగా మంచం మీద పడుకోబెట్టబోయాడు. ఆమె మెడ లోని మంగళసూత్రాల గొలుసు మెలికపడి అతని షర్టు గుండీకి చుట్టుకుంది.

ఆమెను అలాగే పడుకోబెట్టి గౌరి ముఖానికి దగ్గరగా వంగి గుండీకి పట్టుకుని మెలిక తిరిగిన గొలుసును పక్కకు తీశాడు. భయం తగ్గిందా మెకు. భర్త అతి సన్నిహితంగా ఉన్నాడు. అతని ఉచ్ఛ్వాస నిశ్వాసాలు ఆమె శరీరానికి తాకుతు న్నాయి.

పరవశంతో అప్రయత్నంగా అతన్ని దగ్గరగా లాక్కుంది. శివరామ్ వదనంలో చిరుదరహాసం మెరిసింది. ఆమె నుదుటి మీద సున్నితంగా చుంబించాడు. మూసిన కనురెప్పలపైన, నునుపైన చెక్కిళ్ళపైన పెదవులతో నాజూకుగా స్పృశించాడు.

శివరామ్ జుట్టులోకి చేతులు పోనిచ్చి అతని చెంపలమీద ముద్దుపెట్టుకుంది గౌరి.

చెవుల పక్కగా పిన్నులు పెట్టుకుందామె.

పిన్నులుతీసి జుట్టు సరిచేశాడు. బ్లౌజ్‌కు, చీరకు కలిపి ఎడమ భుజం మీద పెట్టిన సేఫ్టీపిన్ తీశాడు. అతని చేతులు ఆమె శరీరంపై మృదువుగా కదులుతున్నాయి. చేతులు స్పృశించిన చోట పెద వులు స్పృశిస్తున్నాయి. ఆ స్పర్శకు అద్భుతంగా స్పందిస్తోందామె.

''ఈ హుక్ తీయవూ!'' కొద్దిసేపు ప్రయ త్నించి విఫలమై అభ్యర్థనగా అడిగాడు.

ఆమె చేయి వెనక్కు వెళ్ళింది. అతనికి సహక రిస్తూ హుక్ తొలగించింది.

ఆమెలోని స్త్రీత్వపు అందాలను పరవశంగా చూశాడు. మధురమైన భావన కలిగింది గౌరికి.

''భయంగా ఉందా?'' అడిగాడామెను.

''ఊహు'' అంది.

''నొప్పిగా అనిపిస్తే చెప్పు''

''ఊ''

చాలాసేపటి తర్వాత-శివరామ్ కళ్ళు ఆనం దంతో, సంతృప్తితో మెరుస్తున్నాయి.

''ఈ కలయిక ఇంత మధురంగా ఉంటుందని ఇప్పుడే తెలిసింది. థాంక్యూ'' అద్భుతమైన అను భూతితో ఆమె చెవిలో అన్నాడు.

గౌరికి కూడా తమ కలయిక మధురమైన అను భూతిని కలిగించింది. సిగ్గుతో ముఖం కొంచెం పక్కకు తిప్పుకుంది. ఆమె ముఖాన్ని తన వైపునకు తిప్పుకుంటూ అడిగాడు ''బావుందా?''

హాయిగా నవ్వింది కానీ జవాబు చెప్పలేదు.

''నొప్పిగా, అసహ్యంగా అనిపించలేదు కదూ!'' అడిగాడు.

''అలా అసలు అనిపించలేదు''

''ఇంకెప్పుడైనా ఇతరుల మాటలు గుడ్డిగా నమ్ముతావా?''

''ఇంకెప్పుడూ నమ్మను. అర్థంలేని భయంతో ఈ రెండు నెలల నుండి మిమ్మల్ని చాలా ఇబ్బంది పెట్టాను సారీ!'' అతని విశాలమైన వక్షంపై చేయి వేస్తూ క్షమాపణ చెప్పింది.

''నీ ఇష్టం లేకుండా నీ నుండి ఆనందం పొందా లని నేను ఎప్పుడూ అనుకోలేదు. ఇద్దరం ఇష్టపడి ఏకమవ్వాలని ఆశించాను. ఈ మధురమైన క్షణాల కోసం ఇంతకాలం నిగ్రహంతో వ్యవహరించాను. నీలోని స్త్రీత్వాన్ని ఇపుడు పరిపూర్ణంగా నాకు అర్పణ చేయడంలో నువ్వెంతటి సంతోషాన్ని చవి చూశావో, నాలోని పురుషత్వాన్ని ఈరోజు నీకు అర్పణ చేయడంలో నాకూ అంతటి ఆనందం కలుగుతోంది. ఈ సమాగమం వల్ల ఇప్పుడు మనం మానసికంగా కూడా మరింత సన్నిహితమ య్యాము కదూ!'' అన్నాడతను.

''అవును''

''మన ఈ కలయికకు కారణమైన నాగేంద్రునికి శతకోటి కృతజ్ఞతలు. కొద్దిసేపయ్యాక స్నానం చేసి దైవదర్శనానికి వెళదాం'' ఆమెను ఇష్టంగా దగ్గరగా లాక్కుంటూ అన్నాడు.

మూడు నెలల తర్వాత-

భార్యను చెకప్‌కు తీసుకువెళ్ళాడ తను.

శివరామ్‌ను చూసిన వెంటనే డ్యాక్టర్ గుర్తుపట్టింది. గౌరిని పరీక్ష చేసిందామె. తన కౌన్సిలింగ్ అవసరం లేకుండానే ఆ దంపతులు ఒకరికొ కరు చేరువైనందుకు, వెంటనే ఫలి తాన్ని చూపినందుకు కళ్ళతోనే అత నికి అభినందనలు తెలిపింది నవ్వుతూ.

ఒకింత సిగ్గుపడి శివరామ్ కూడా నవ్వాడు. ☆

